క్లుప్తంగా

మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తిరుమలగిరి : ఈ నెల 7, 8 తేదీల్లో జరిగే అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభల పోస్టర్లను శుక్రవారం తిరుమలగిరిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వై.నరేష్ మాట్లాడారు. ఓబీసీ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంప్రభు, బ్రహ్మం, కడెం లింగయ్య, పొన్నం వెంకన్న, సోమరాజు, రామ్మూర్తి, శ్యాంయాదవ్, యాదగిరి, సోమకృష్ణ, సోమనారాయణ, రాములు, అశోక్ గౌడ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే వారికి గుర్తింపు



నాగారంలో బదిలీపై వెళ్తున్న ఎంపీఓను సన్మానిస్తున్న అధికారులు, సిబ్బంది

నాగారం : విధి నిర్వహణలో కష్టపడి పనిచేసిన వారికి ఎల్లప్పుడూ గుర్తింపు లభిస్తుందని మాజీ ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. బదిలీపై వెళ్తున్న ఎంపీఓ ధార శ్రీనివాస్‌కు శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. ఉద్యోగులు ఎక్కడికి వెళ్లినా ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలన్నారు. అనంతరం ఎంపీఓ ధార శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ఐదేళ్ల పాటు సహకరించిన ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి, ఈజీఎస్, గ్రామపంచాయతీ కార్యదర్శులకు, మాజీ సర్పంచ్‌లకు, మాజీ ఎంపీటీసీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీఓ ధార శ్రీనివాస్‌ను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మారయ్య, ఏపీఓ రవి, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న బెజవాడ వెంకటేశ్వర్లు

చివ్వెంల : ప్రజా సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మండవ వెంకటేశ్వర్లు, బొమ్మగాని శ్రీనివాస్, మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, బూర వెంకటేశ్వర్లు, ఖమ్మంపాటి అంతయ్య, రేగట్టె లింగయ్య, నిమ్మల ప్రభాకర్, పొదిల లింగయ్య, యల్లమ్మ, వెంకటమ్మ, ఉమ, నాగమణి, వెంకటేష్, ఆవుల మల్లేష్, రాములు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

అర్వపల్లి : అర్వపల్లి నూతన ఎస్ఐగా సీహెచ్.బాలకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట టౌన్ పోలీస్‌స్టేషన్ ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్‌కె. యాకూబ్ సూర్యాపేట వీఆర్‌కు బదిలీ అయ్యారు.

నూతనకల్ : నూతనకల్ ఎస్ఐగా మహేంద్రనాథ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట టూటౌన్ ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు.

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల తహసీల్దార్‌గా లాలు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన మహేందర్‌రెడ్డి బదిలీపై వెళ్లారు. దీంతో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న లాలుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్‌గా చంద్రశేఖర్

అర్వపల్లి : పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా చీఫ్ కోఆర్డినేటర్‌గా మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన పాస్టర్ కేలోతు చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సూర్యాపేటలో శుక్రవారం ఆయనకు జిల్లా గౌరవ అధ్యక్షుడు కాసర్ల శ్రవణ్‌కుమార్, జిల్లా చీఫ్ అడ్వైజర్ డాక్టర్ సిల్వి కొత్తపల్లి నియామకపత్రాన్ని అందజేశారు. అనంతరం చంద్రశేఖర్‌ను సన్మానించి అభినందించారు. కాగా చంద్రశేఖర్ ఇప్పటికే తుంగతుర్తి నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

సమకూరుతున్న కనీస వసతులు

- ప్రభుత్వ పాఠశాలలకు రెండు విడతలుగా నిధులు విడుదల
- జాజిరెడ్డిగూడెం మండలంలోని 19 పాఠశాలల్లో కొనసాగుతున్న పనులు



బొల్లంపల్లి పాఠశాలలో విద్యార్థుల తాగునీటి కోసం ఏర్పాటు చేసిన నల్లాలు



లోయపల్లి పాఠశాలలో పూర్తయిన మరుగుదొడ్ల నిర్మాణం

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు సమకూరుతున్నాయి. ఇప్పటికే పనులు 80 శాతం మేర పూర్తి కావస్తున్నాయి. గత ప్రభుత్వం తీసుకొచ్చిన మన ఊరు–మన బడి పథకంతో కొన్ని పాఠశాలల్లో కొంతమేర వసతులు ఏర్పాటు చేసినా, మిగిలిన పాఠశాలల్లో సమస్యలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో కనీస వసతులు కల్పించేందుకు ప్రస్తుత ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రెండు విడతలుగా మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరు చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలకు అభివృద్ధి పనుల నిర్వహణ బాధ్యతలను అప్పగించారు. దీంతో ఈ కమిటీలతో పాటు ప్రధానోపాధ్యాయులు పాఠశాలల్లో పనులను చేపడుతున్నారు.

మొత్తం రూ.42 లక్షలు మంజూరు..

జాజిరెడ్డిగూడెం మండలంలోని 19 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు మొదటి విడతలో రూ.27లక్షలు మంజూరు కాగా పనులు చేపడుతున్నారు. రెండో విడతలో తాగునీటి కోసం ప్రత్యేకంగా రూ.15 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో మండలంలోని సీతారాంపురం, బొల్లంపల్లి, పర్సాయపల్లి జెడ్పీహెచ్ఎస్, పడమటితండా, కొమ్మాల జెడ్పీహెచ్ఎస్, కొమ్మాల ప్రాథమిక పాఠశాల, కొమ్మాల ఆవాసం కొత్తగూడెం, కోమటిపల్లి, సూర్యానాయక్‌తండా, వీర్యానాయక్‌తండా, గన్నెనాయక్‌తండా, కుంచమర్తి, ఉయ్యాలవాడ, తుంగగూడెం, కోడూరు, లోయపల్లి, నాన్యతండా, వేల్పుచర్ల పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయి. ఈ నిధులతో మరుగుదొడ్ల మరమ్మతు, ఎలక్ట్రికల్ పనులు, తాగునీరు తదితర మౌలిక వసతులను కల్పిస్తున్నారు. ఇప్పటికే ఆయా పాఠశాలల్లో 80 శాతం మేర పనులు పూర్తయ్యాయి.

మౌలిక వసతులు కల్పిస్తున్నాం



జాజిరెడ్డిగూడెం మండలంలోని పాఠశాలల్లో మౌలిక వసతులు, తాగునీటి వసతి పనులు చేపట్టాం. మౌలిక వసతుల పనులు పూర్తి కాగా తాగునీటి వసతి కల్పించే పనులు జరుగుతున్నాయి. ఇంకా కొన్ని చిన్న చిన్న మరమ్మతులు చేపడుతున్నాం.

– కుంభం వెంకటరమణ, చైర్‌పర్సన్, జాజిరెడ్డిగూడెం

నీటి సమస్య తీరనుంది



వివిధ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టిన పనులు 80శాతం మేర పూర్తయ్యాయి. మిగిలిన పనులు చేపడుతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు నీటి సమస్య తీరనుంది.

– డి.సందీప్‌కుమార్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ

హామీలు అమలు చేయాలని వినతి



తుంగతుర్తిలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు

తుంగతుర్తి : ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కంటమయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అనేక రకాల వాగ్దానాలు చేసిందని అన్నారు. వాటన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు ఇవ్వనందున పేదలు చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు, అసంఘటిత రంగ కార్మికులకు వారి జీవన ప్రమాణాలకు అనుగుణంగా భరోసా పథకాలను అమలు చేయాలని కోరారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలచేయాలని, విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ మాజీ జిల్లా అధ్యక్షుడు వేర్పుల లక్ష్మణ్, నాయకులు మీనయ్య, వేల్పుల, పరశురాం, వెంకటేష్, నారాయణ, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వినికిడి మిషన్ల పంపిణీ



హియరింగ్ మిషన్లు పంపిణీ చేస్తున్న సంస్థ సీనియర్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ అబ్దుల్ రహీం

సూర్యాపేటరూరల్: కాసరబాద రోడ్డులోని అపూర్వ బధిరుల పాఠశాల విద్యార్థులకు ఆశ్రయ్ ఆకృతి సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రూ.4 లక్షల విలువ గల వినికిడి(హియరింగ్) మిషన్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అబ్దుల్ రహీం, డాక్టర్ ప్రవీణ్‌రెడ్డి, జీఎస్, సాయి ప్రసాద్, అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ డి. మధనాచారి పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవి



రామన్నగూడెంలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మహిళలు, అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది

అర్వపల్లి : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని మండల సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చునాయక్ అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన తల్లిపాల వారోత్సవంలో పాల్గొని మాట్లాడారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ లలిత, అంగన్‌వాడీ టీచర్ అనిరెడ్డి పుష్పలత, ఉపాధ్యాయులు నీరజ, సుధారాణి, గిరిజ, శైలజ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

నాగారం : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవి అని పల్లె దవాఖానా డాక్టర్ ఉదయప్రణవ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రుపాలు అందించాలని అన్నారు. ముర్రుపాలల్లో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని తెలిపారు. తల్లిపాలల్లో అన్ని రకాల పోషకాలు ఉంటాయని, ఆరు నెలల పాటు బిడ్డకు తల్లిపాలు అందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అలాగే మండలంలోని డి.కొత్తపల్లి, నాగారం, ఈటూరు, ఫణిగిరి తదితర గ్రామాల్లో అంగన్‌వాడీ టీచర్లు తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.లక్ష్మణ్, అంగన్‌వాడీ టీచర్లు డి.లక్ష్మి, జి.రూప, సీతమ్మ, జయమ్మ, కాంతమ్మ, కార్యదర్శి అంబేద్కర్, ఏఎన్ఎంలు జాజుల యల్లమ్మ, బండి సంధ్య, ఆశవర్కర్లు ఇందిర, విజయలక్ష్మి, నాగలక్ష్మి, అనిత, మణెమ్మ, మట్టమ్మ, నాగమణి, వీబీకే రాణి, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేయస్కరమని మండల వైద్యాధికారి నాగేష్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. తల్లి పాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



నాగారం : వర్ధమానుకోటలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు



మద్దిరాలలో తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్న మహిళలు, అంగన్‌వాడీలు, వైద్యసిబ్బంది

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



ఆత్మకూర్(ఎస్) : మంద కృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



మద్దిరాలలో..

ఆత్మకూర్(ఎస్) : ఎస్సీ రిజర్వేషన్‌ల ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ఆత్మకూరు ఎక్స్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చి సంబురాలు జరిపారు. వర్గీకరణ కోసం నిరంతరం పోరాడిన మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సూర్యాపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ ములకలపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా సీనియర్ నాయకుడు బత్తుల వెంకట్ రాములు మాదిగ, మండల ఉపాధ్యక్షుడు తిప్పర్తి గంగరాజు మాదిగ, మారిపల్లి జగన్ మాదిగ, పోకల మధుకర్ మాదిగ, పాల్వాయి వెంకటేష్, బొల్లెపాక మహేష్ మాదిగ, మచ్చ సురేష్ మాదిగ, పిడమర్తి రాములు మాదిగ, మార్కు మాదిగ, ములకలపల్లి వెంకన్న మాదిగ, పల్లెల వేణు మాదిగ, నెమ్మాది వెంకన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమర వీరులకు అంకితం

తిరుమలగిరి : ఎస్సీ వర్గీకరణ విజయం మాదిగ అమరవీరులకు, ఉద్యమకారులకు అంకితమని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య తెలిపారు. శుక్రవారం బాలాజీ ఫంక్షన్ హాల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీలలోని 59 కులాలకు వారి జనాభా నిష్పత్తి ప్రకారంగా ఏ, బీ, సీ, డీ వర్గీకరణ జరగాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ 30 ఏళ్లుగా పోరాటం చేశారని తెలిపారు. ఈ న్యాయమైన డిమాండ్‌ను సుప్రీం కోర్టు ఆమోదించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరి శ్రీను, గుగులోతు శ్రీనునాయక్, వేముల వెంకన్న, సురేష్, ప్రశాంత్, గణేష్, బాబు, బబ్లూ, సాయి, అరుణ్, అనిల్ పాల్గొన్నారు.



నూతనకల్‌లో కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



తిరుమలగిరిలో అభివాదం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పోరాటాల ఫలితమే వర్గీకరణ తీర్పు

నూతనకల్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించిన పలు పోరాటాల ఫలితమే ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన వర్గీకరణ సంబురాల్లో పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నకిరేకంటి మధు, గంగాధర్ లక్ష్మీకాంత్, గంటా గోపి, ఇరుగు సోమయ్య, రవికుమార్, నవీన్, వెంకన్న, వీరబాబు, మనోజ్, సురేష్, విజయ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై అనుమతిస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వాయి బాలయ్య మాట్లాడారు. గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేసిన పోరాట ఫలితమే ఈ తీర్పు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్టు



తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో అరెస్టయిన ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు

తిరుమలగిరి : గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు ఇవ్వాలని శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడారు. ఐదు సంవత్సరాలుగా చేపట్టిన పనులకు లక్షలాది రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కోరారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, కరుణాకర్, దేవా, జాటోతు రవి, ధరావత్ రవి ఉన్నారు.

తుంగతుర్తి : గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లుల కోసం శుక్రవారం సచివాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు వెళ్లకుండా మాజీ సర్పంచ్ యాకు నాయక్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మాజీ సర్పంచ్‌ల బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్టులు చేయడం అప్రజాస్వామికం అన్నారు.

నాగారం : గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని కోరుతూ శుక్రవారం సచివాలయ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాజీ సర్పంచ్‌లు మాట్లాడారు. న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సచివాలయ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం హేయమైన చర్య అని అన్నారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు షేక్.నాగుల్ మీరా, వేర్పుల సాలయ్య, బిళ్ల పుష్పమాల, సత్తిరెడ్డి, పేరాల సరిత, యాదగిరి తదితరులు ఉన్నారు.

నూతనకల్ : పెండింగ్ బిల్లుల మంజూరు కోసం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం ఎదుట నిర్వహిస్తున్న ధర్నాకు వెళ్లకుండా మండలంలోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో చూడి లింగారెడ్డి, కొంపెల్లి రాంరెడ్డి, బాబురావు, సోమనర్సమ్మ తదితరులు ఉన్నారు.

'ఎమ్మెల్యే అనుమతి లేనిదే చేరికలు చెల్లవు'



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే మందుల సామేల్ అనుమతి లేకుండా పార్టీలో చేరికలు చెల్లవని మాజీ ఎంపీటీసీ చిత్తలూరి నారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి కృషి చేసి ఇతర పార్టీల్లో ఉన్న నాయకులను స్థానిక నాయకుల అనుమతి లేకుండా చేర్చుకోవడం సరైన చర్య కాదని ఆయన తెలిపారు. మిర్యాల గ్రామానికి చెందిన కనకటి వెంకన్నతోపాటు మరికొంత మందిని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి పార్టీలో చేర్చుకోవడం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడమేనన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేకు సమాచారం లేకుండా పార్టీలోకి తీసుకోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి నాగరాజు, ఏర్పుగొండ సురేష్, సాబాది వాసుదేవరెడ్డి, పాల్వాయి కార్తీక్, బొల్లెద్దు నాగయ్య, పాల్వాయి మధు, బొల్లెపల్లి సాయి, ములకలపల్లి గణేష్, వేముల రాము, సాయికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలగిరి : అనంతారం బిక్కేరు వాగు నుంచి రెండు ట్రాక్టర్లతో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా స్థానిక పోలీసులు శుక్రవారం పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.

తిరుమలగిరి తహసీల్దార్ బదిలీ

తిరుమలగిరి : తిరుమలగిరి మండల తహసీల్దార్ ఎల్.సుధ రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల ముందు మేడ్చల్ జిల్లా నుంచి ఇక్కడికి వచ్చారు. తిరుమలగిరి నూతన తహసీల్దార్‌గా డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లో నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి




నాగారం : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన బైరెడ్డి మట్టారెడ్డి, నాగులపహాడ్ గ్రామానికి చెందిన సంకరమద్ది మణెమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. శుక్రవారం మృతుల కుటుంబాలను మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పరామర్శించారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నారాయణగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నారాయణ రాఘవరెడ్డి అనారోగ్యానికి గురికావడంతో అతడిని పరామర్శించి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, కొండ జానకిరాములు, మామిడి నాగయ్య, మాజీ ఎంపీటీసీ మామిడి రేవతి, దంతాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నాగారం : మండల పరిధిలోని నాగారంబంగ్లా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు బుర్రి సురేష్‌రెడ్డి తండ్రి బుర్రి బుచ్చిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ శుక్రవారం మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, సంకేపల్లి రఘునందన్ రెడ్డి, గుండగాని అంబయ్యగౌడ్, దోమల బాలమల్లు, ఈదుల కిరణ్‌కుమార్, కూరం వెంకన్న, కన్నెబోయిన మల్లేష్, కన్నెబోయిన కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, దోమల వెంకన్న, శ్రవణ్‌కుమార్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జీఓ నంబర్ 10ని రద్దు చేయాలి



ఏఐటీయూసీలో చేరుతున్న అంగన్‌వాడీ టీచర్లు

తుంగతుర్తి : అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు అరకొరగా రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓ నంబర్ 10ని రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరుణ కుమారి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీహెచ్.సీతామాలక్ష్మి, ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి, న్యాయవాది గుగులోతు రాజారాం, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, రామస్వామి, అంగన్వాడీ నాయకురాలు ఏ.స్వప్న, రేకల సుమిత్రదేవి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

బురద రోడ్డుతో ఇబ్బందులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం–కొత్తగూడెం లింకు రోడ్డు వర్షాలకు బురదమయంగా మారుతుండడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం వారు రహదారిపై బురదమడుగులో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జాజిరెడ్డిగూడెం–కొత్తగూడెం గ్రామాల మధ్య ఉన్న 3కిలోమీటర్ల రహదారి బీటీగా మార్చాలని కోరారు. కార్యక్రమంలో బింగి కృష్ణమూర్తి, రింగు నరహరి, యాదయ్య, లింగయ్య, సురేష్, శ్రీను, లింగంపల్లి రమేష్ పాల్గొన్నారు.

యువజన సంఘం మండల అధ్యక్షుడిగా నగేష్



చివ్వెంల : తెలంగాణ యువజన సంఘం మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని బి.చందుపట్లకు చెందిన చెరుకు నగేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో అతడిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పోరెళ్ల విప్లవ్‌కుమార్ ఆయనకు నియామకపత్రాన్ని అందజేశారు.

ఆర్థికసాయం అందజేత

తిరుమలగిరి : మండల పరిధిలోని తాటిపాముల గ్రామానికి చెందిన చెవిటి శాంతికుమార్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతడి రెండు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో బాధితుడికి శుక్రవారం మాజీ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్ రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి

పెన్‌పహాడ్ : పెన్‌పహాడ్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కేశగాని లక్ష్మణ్ బాబు మృతి చెందారు. దీంతో శుక్రవారం ఆయన మృతదేహానికి టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూముల సురేష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీరాములు, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.